GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 46 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శుక్రవారం : అక్టోబర్-18-2024 | పేజీలు : 3

స్ఫూర్తి ప్రదాత కుమ్రం భీమ్

- నివాళులర్పించిన సీఎం రేవంత్..

టీ మీడియా,అక్టోబర్ 17,హైదరాబాద్: ఆదివాసీ గోండుల వీరత్వాని చాటిన మహనీయుడు కుమ్రంభీమ్ అందరికీ స్ఫూర్తి ప్రదాత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో రాచరికం, దొరతనంపై పోరాడారన్నారు. ఆత్మగౌరవ పోరాటాలకు నిత్య స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఆ విప్లవవీరుడి వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.

సుందరీకరణ కాదు...

మూసీ నది పునరుజ్జీవం

- దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం
- కొందరు మెదడులో విషం నింపుకొన్నారు.
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 17, హైదరాబాద్: తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలపై మాట్లాడుతూ, "మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టాం. నగరం మధ్య గుండా నది వెళ్తున్నరాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు అని అన్నారు.మూసి పరివాహక ప్రాంతాల్లో 33 మంది అధికారుల బృందం పని చేసిందని తెలిపారు. మూసి పరివాహక ప్రాంతం ప్రజలను ఆదుకోవడం ఎలా అనే దానిపై దృష్టి సారించారన్నారు. మూసి లో ఉన్న మురికి కంటే ఎక్కువ.. వాళ్ల మెదడు అంత విషం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. దుబాయ్ వెళ్లి.. సుందరీకరణ పేరుతో గుండు మీద జుట్టు పెంచుకొనే పాలసీ కాదని.. పోలీసులతో గుర్రాలతో తొక్కించినట్లు చేయమన్నారు. కొండపోచమ్మ, రంగనాయకసాగర్ , మల్లన్న సాగర్, కిష్టాపూర్ కి నేను సెక్యూరిటీ లేకుండా వస్తా.. మీరు వస్తారా అని బీఆర్ఎస్ నాయకులకు రేవంత్ సవాల్ విసిరారు. రచ్చ బండ నిర్వహిద్దాం.. కేసీఆర్.. నీ నియోజక వర్గానికే వస్తా. రచ్చ బండ దగ్గర కూర్చొని మాట్లాడదాం. మాకేం అభ్యంతరం లేదు. ప్రజలు ఇచ్చిన బాధ్యత కాబట్టి ప్రజలకు మేలు చేయాలన్న దే మా ఆలోచన. మూసి సుందరీకరణ కాదు. ప్రక్షాళన. దుబాయ్ వెళ్లి జుట్టు మొలిపించుకునే టట్టు కాదు. నది ప్రవహించే నగరం దేశం లోనే లేదు. అలాంటి నగరం హైదరాబాద్ లో ఉంది. దాన్ని పాలకుల నిర్లక్ష్యం వల్ల మురికి కూపం అయ్యింది. మూసి పునరుజ్జీవం పోస్తాం. సమస్యలు తెలుసుకుని ఒక్కొక్కరిని తరలించాలని మా ఆలోచన" అని అన్నారు. ఆరు నెల్ల నుంచి అధికారులు మూసీ ప్రాజెక్ట్ పై సర్వే చేస్తున్నారని రేవంత్ చెప్పారు.వేములఘాట్.. మల్లన్న సాగర్ ముంపు గ్రామాలు.. ఎవరికైనా ఇండ్లు.. ఇంటి తాళం ఇచ్చారా అని ముఖ్యమంత్రి గత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "మిడ్ మనేరు ను పిల్లను ఇచ్చిన పాపానికి ఊరి నే ముంచారు. హైడ్రా ఏదైనా బూతమా.. ఫార్మ్ హౌస్ లో ఉన్న దొరనా. వచ్చి కబలించుకు పోవడానికి.. బఫర్ జోన్ లో 10 వేల ఇండ్లు ఉన్నాయి. వారిని ఎలా ఆదుకోవాలి.. బెటర్ లైఫ్ ఎలా ఇవ్వాలి అని ఎంఎల్ఏ లతో మాట్లాడండి అని మంత్రులకు చెప్పినం. బుల్డోజర్ లు మామీద నుంచి పోనియ్యాలి అని పోటీ పడుతున్నారు. నగరాన్ని సర్వ నాశనం చేయదలుచుకున్నారా అని విపక్షాలను ప్రశ్నించారు.వర్షం వస్తె చెన్నై.. బెంగుళూరు ఏమైంది చూశారా..? దుబాయ్ ఏమైంది. వయనాడ్ లో పరిస్థితి ఏమైందో తెలియదా ఖమ్మం.. విజయవాడ మునిగి పోయింది. కండ్ల ముందు చూశాం. మూసి వల్ల మాకు ఆర్థిక ప్రయోజనం ఏమైనా ఉందా మాకు..? ఉప్పెన వచ్చిందంటే.. కొట్టుకు పోతాం. నాకు అనుకున్నవి అన్ని వచ్చాయి. నాకేమైనా వస్తుందా.. మీరంతా చెప్పండి.. వద్దు అంటే వదిలేద్దాం. టెండర్ క్యాన్సల్ చేసి పంపుతాం. నల్గొండ వాళ్ళ బాధలు పట్టవా. నల్గొండ వాళ్లంతా అడుగుతున్నారు. అడగడం అన్నా.. మానేయండి. నల్గొండ ప్రజలు మౌనగా ఉంటే ఎలా. నన్ను బ్లేమ్ చేసేది ఓ దోపిడీ దొంగవాడు నన్ను తిడితే బాధ పడను. లక్ష 50 కోట్లు అంటున్నాడు. ఇదేమైనా కాళేశ్వర మా?" అని ప్రతిపక్షాలను సీఎం ప్రశ్నించారు.

గతంలో. సిలింగ్ యాక్ట్ నీ కూడా దొరలు.. భూస్వాములు వ్యతిరేకించారని.. ఎప్పుడు ఎవరో ఒకరు వ్యతిరేకిస్తునే ఉంటరన్నారు. అధికారం కోల్పోయిన వాళ్ళు కొందరు ఇలా ప్రతిదీ అడ్డుకోవాలని చూస్తున్నారని.. అధికారులు.. మంత్రుల ముసుగులో దోచుకున్న బంది పోటు దొంగలు వాళ్ళు అని తీవ్రంగా విమర్శించారు. అలాంటి బందీ పోటు దొంగలు మూసిని అడ్డుకుంటున్నారని.. అద్దాల మెడల కోసం.. అందాల భామల కోసం మేము చేయడం లేదని మండిపడ్డారు.

అప్రమత్తంగా ఉండండి

-అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు..

టీ మీడియా,అక్టోబర్ 17,అమరావతి: రాష్ట్రంలో భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో గురువారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితిని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లాల అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగుల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, నీటి నిర్వహణ చర్యలను ఇరిగేషన్ అధికారులు వివరించారు. ఈ రోజు కూడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరిక నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లు, అధికారులకు సూచించారు.

నెల్లూరుని ముంచెత్తిన వర్షం

కాగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వరికుంటపాడు మండలం, కనియంపాడులో పిల్లాపేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. కొండాపురం మండలం, సత్యవోలు అగ్రారం మిడత వాగులో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నెల్లూరు జిల్లాలో... భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, రెవెన్యూ, పోలీసు అధికారులతో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్‌తో మంత్రి చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తుకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.

తుపాను ప్రభావం వల్ల ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. కలెక్టరేలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దని మంత్రి చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి ఆనం చెప్పుకొచ్చారు. ఆనం ఆదేశాలతో ముఖ్యంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఆర్డీవో పావని, అధికారులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు.



చిత్తూరు జిల్లాలో...

చిత్తూరు జిల్లాలో నాలుగు రోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ముంపు ప్రాంతాల్లోని ప్రజల కోసం ముందస్తుగా అధికారులు 208 పునరావాసకేంద్రాలు ఏర్పాటు చేశారు. వాకాడు, చిల్లకూరు, కోట, తడ, గూడూరు, బీఎన్‌కండ్రిగ, దక్కిలి ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఇక సముద్ర తీర ప్రాంత మండలాలైన చిల్లకూరు, వాకాడు, కోట, తడ, సూళ్లూరుపేటలో భారీ వర్షపాతం నమోదైన నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధమైంది. వాకాడు మండలం తూపిలిపాళెం ఎస్టీకాలనీ వాసులను ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రానికి తరలించారు. మిగతా మండలాల్లోని ప్రజలను రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను గూడూరు ఆర్డీవో కార్యాలయానికి తరలించారు.

జమిలీ ఎన్నికలొస్తున్నాయి

-మళ్లీ మనమే
-మాజీ ముఖ్యమంత్రి జగన్

టీ మీడియా,అక్టోబర్ 17,తాడేపల్లి:జమిలీ ఎన్నికలు రాబోతున్నాయని.. మళ్లీ మనమే అధికారంలోకి వస్తామని ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కీలక సూచనలు చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో సమావేశమైన ఆయన పలు అంశాలపై చర్చించారు. జమిలీ ఎన్నికలు అంటున్నారని, పార్టీ నేతలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అన్ని కమిటీలు పూర్తి స్థాయిలో పని చేయాలని సూచించారు. ఇంట్లో కూర్చుంటే ఏమీ రాదని, సమస్యలపై పోరాటాలు చేయాలని చెప్పారు. అన్యాయాలపై ధర్నాలు, నిరసనలు తెలిపాలని, బాధితులకు అండగా నిలవాలని తెలిపారు. అలా చేస్తేనే ప్రజల్లో ఉధృతమైన స్పందన వస్తుందన్నారు. కష్టపడిన వారికి పార్టీలో అవకాశాలు లభిస్తాయని జగన్ పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా త్వరలో సమీక్షలు నిర్వహిస్తామని, ఇంచార్జుల పని తీరు మెరుగుపర్చు కోవాలని, చురుగ్గా పని చేసిన వాళ్లకు రేటింగ్స్ ఇస్తామని పార్టీ నేతలకు జగన్ సూచించారు. పూర్తి స్థాయిలో కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని నేతలకు పిలుపునిచ్చారు. త్వరలోనే అన్ని నియోజకవర్గాల్లో సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మంగళగిరి, రేపల్లె నియోజకవర్గాలకు కొత్త ఇంచార్జులను నియమించామని, త్వరలో మరికొన్ని నియోజకవర్గాలకు ఉంటాయని పేర్కొన్నారు. బూత్ లెవర్ కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నేతలకు జగన్ సూచించారు.

1,200 కోట్ల కుంభకోణం

-ఐపీఎస్ అధికారిణిపై సీబీఐ కేసు

టీ మిడియా, అక్టోబర్ 17 ,ముంబై: భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపీఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సీఐడీ దర్యాప్తులో ఇది బయటపడింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) ఆమెపై కేసు నమోదు చేసింది.) మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ.1,200 కోట్ల కుంభకోణం వెలుగుచూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేర విభాగం డీసీపీగా ఉన్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు. అయితే ఒకే రోజు ఒకే నేరం కింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదుదారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయం ఉన్నట్లు సీఐడీ విచారణలో వెల్లడైంది. దీంతో సీఐడీ నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదు చేయాలని పూణె పోలీసులను మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సీబీఐకి బదిలీ చేశారు. దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, చీటింగ్ కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపీఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సీబీఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బీ, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

ఉడుత ఊపులకు భయపడం

-పోరాటాలు మనకు కొత్త కాదు..
- అందరికీ అండగా ఉంటాం - కేటీఆర్

టీ మీడియా,అక్టోబర్ 17,హైదరాబాద్ :సీఎం రేవంత్ రెడ్డి మూర?పు విధానాల వల్ల గాంధీ భవన్, బీజేపీ ఆఫీసు వైపు జనాలు చూడడం లేదు. చలో తెలంగాణభవన్ అని ఇటు వైపు వస్తున్నారు. హైడ్రా బాధితులు కూడా వచ్చారు. చిట్టి నాయుడి పాలలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారు. రైతులు తిట్టని తిట్టు తిడుతున్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇవ్వలేదు. బతుకమ్మ చీర దిక్కు లేదు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫా వచ్చేవి అని ఆడబిడ్డలు బాధపడే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడం.. ఈ చిట్టి నాయుడు మనకు ఓ లెక్క కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. గుంపు మేస్త్రీ అంటే కట్టెతోడు.. ఈ చిట్టినాయుడు కూల్చేటోడు అని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసమే టీఆర్ఎస్ ఆవిర్భావించింది. 14 ఏండ్లు ఎన్నో ఉద్యమ పోరాటాల్లో విద్యార్థి నాయకులు కథానాయకులగా వ్యవహరించారు. కదనరంగంలో విజృంభించి కొట్లాడి ప్రాణత్యాగం చేసిన ప్రతి అమరవీరుడికి పాదాభివందనం. పోరాటం మనకు కొత్త కాదు. 14 ఏండ్ల కొట్లాడాం. పెద్ద పెద్ద నాయకులతో కొట్లాడినం. రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు వంటి నాయకులతో తలపడి చివరకు తెలంగాణ తెచ్చాం. మరి ఈ చిట్టి నాయుడు మనకు ఓ లెక్క కాదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.హైదరాబాద్ చుట్టూ సముద్రం ఉంది అంటడు రేవంత్ రెడ్డి. ఏ రాయితో నెత్తి పగులగొట్టుకోవాల్నో తెలుస్తలేదు. మొన్న ఓ సారి మాట్లాడుతూ.. మన తెలంగాణలో భాక్రా నంగల్ డ్యామ్ ఉందని చెప్పిండు. రేవంత్ రెడ్డి వల్ల ఇన్ని కొత్త విషయాలు తెలుస్తున్నాయి. రేవంత్ రెడ్డి ప్రకారం విప్రో సీఈవో సత్య నాదెళ్ల.. ఆయనకు ఏం తెల్వదు.. ఎవడన్న చెప్పబోతే వినడు. పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది రాష్ట్రం పరిస్థితి ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.ప్రస్తుతం మనం ప్రజలను చైతన్యవంతులను చేయాలి. 95 శాతం ఉద్యోగాలు స్థానికులకే దక్కేలా కేసీఆర్ పోరాటం చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో జిల్లాకో మెడికల్ కాలేజీ లేదు. జిల్లాకో నర్సింగ్ లేదు. గురుకుల పాఠశాలలు 1000 పైచిలుకు లేవు. కానీ ఇవన్నీ తెలంగాణలో ఉన్నాయి. గురుకులాల్లో ఒక్కో విద్యార్థి మీద లక్షా 25 వేలు ఖర్చు పెడుతున్నాం. ఇవన్నీ మనం సాధించిన విజయాలు అని కేటీఆర్ తెలిపారు.

తమిళనాడు స్థిరాభివృద్ధికి..

ఎంజీఆర్ పునాది

-డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

టీ మీడియా,అక్టోబర్ 17,అమరావతి : తమిళనాడు సుస్థిరాభివృద్ధికి ఎంజీ రామచంద్రన్(ఎంజీఆర్) గొప్ప పునాది వేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్విట్టర్‌వేదిక ద్వారా జనసేన తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఎంజీఆర్ పార్టీని స్థాపించి పేదలు, అన్నార్థులకు సాయం చేశారని, ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు.ప్రజల అవసరాలను గుర్తించడంతో పాటు భావితరాల బాగు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడంలో ఎంజీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నానని అన్నారు. ఎంజీఆర్ వారసత్వాన్ని జయలలిత విజయవంతంగా కొనసాగించారని తెలిపారు.తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం , రాష్ట్రాన్ని అభివృద్ధి , సంక్షేమంలో ఉన్నత శిఖరాల వైపు పార్టీని నడిపించాలని కోరారు. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకున్న గౌరవం, తమిళుల అలుపెరగని పోరాట పటిమంటే నాకు ఎప్పటినుంచో గౌరవమని అన్నారు.

బాధితులకు అండగా హైడ్రా చీఫ్

-పరిహారం ఇప్పిస్తాం
-బిల్డర్ల చేతిలో మోసపోయినట్లు గుర్తింపు

టీ మీడియా, అక్టోబర్ 17,హైదరాబాద్ :అక్రమణ బాధితులకు అండగా ఉండాలని హైడ్రా చీఫ్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. బిల్డర్ల మాయ మాటలతో ఇండ్లు కొని చాలామంది మోసపోయినట్టు గుర్తించారు. అలాంటి ఇండ్ల కూల్చివేతలతో పూర్తిగా నష్టపోయిన నిర్వాశితులకు నష్టపరిహారం అందించే దిశగా ఆయన చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల వివాదాస్పదమైన పటేల్‌గూడ నిర్మాణాల కూల్చివేతకు సంబంధించి సోషల్‌మీడియాలో ఓ వ్యక్తి లేవనెత్తిన అంశంపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పటేల్‌గూడలో ఓ ఇంట్లో యజమాని గృహప్రవేశం చేసిన ఆరు రోజులకే ఆ ఇంటిని కూల్చేశారని, ఇప్పటికీ

మిగతా 3లో..

గ్రూప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

-అధికారులకు సీఎస్ ఆదేశం

టీ మీడియా,అక్టోబర్ 17,హైదరాబాద్ : ఈ నెల 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఏవిధమైన పొరపాట్లు లేకుండా అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. టీజీపీఎస్సీ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాలయం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ముష్రాఫ్ అలీ, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 34,383 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్ శాంతి కుమారి.టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ

మిగతా 3లో..

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

టీ మీడియా, అక్టోబర్ 17, మహానంది:మహానంది మండలం పుట్టుపల్లె గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను టిడిపి నాయకుడు వాల్మీకి రామచంద్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మహానంది తాహాశీసిల్దార్ పి.రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరై, వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరిత్రను అద్భుతంగా రాసిన మహనీయుడని,రామాయణాన్నిమనకు అందించిన మహర్షి అని కొనియాడారు.జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత గద్వాల రామకృష్ణుడు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి జీవితం అదర్శనీయమని ఆయన చూపిన మార్గంలో ముందుకు పయనించి సామాజిక రుగ్మతలను తొలగించి అసమానతలు లేని సమాజాన్ని అందించినపుడే వాల్మీకి ఘనమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ అక్బర్ పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్, జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత గద్వాల రామకృష్ణుడు, మండల టిడిపి నాయకులు గడ్డం నాగ పుల్లయ్య, కంచర్ల శివశంకర్, కాకర్ల శివ, గుద్దేటి నాగరాజు, దస్తగిరి, హరినాథ్ రెడ్డి, రామయ్య, ప్రతాప్ ,మద్దిలేటి, సుంకులయ్య, పాల్గొన్నారు

గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు

-ప్రారంభించిన మాక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి

టి మిడియా, అక్టోబర్ 17 ,నర్వ:సర్వ మండల కేంద్రంలో ప్రాథమిక పశు వైద్యశాలలో పశువులకు ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించి వాల్మీకి మహర్షి వి గ్రహానికి ప్రత్యేక పూజాలు చేసీ వాల్మీకి కమ్యూనిటి హల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలగె వరి ధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రాంభించి కంగ్రెస్ ప్రభుత్వమ రైతు పక్షపాతి ప్రభుత్వమణి రైతుల కు ఎలాంటీ ఇబ్బందీ కలగ కుండా చూసుకుంటుందని, మండలం లో ఉన్నా అన్ని కమ్యూనిటీ హల్లు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు.

మహనీయుల విగ్రహాలు వెంటనే ఏర్పాటు చేయాలి

-అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్

టీ మీడియా, అక్టోబరు 17, వనపర్తి బ్యూరో : రామాయణ కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో వివేకానంద విగ్రహం పక్కన, వాల్మీకి సంఘం నాయకులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేతుల మీద భూమి పూజ చేయడం అందులో పాల్గొన్న అఖిలపక్ష ఐక్యవేదిక.ఐక్యవేదిక అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తిలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పే సమయంలో వివాదాస్పదం అవుతూ వస్తుండడంతో వాల్మీకి సోదరులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి స్థలం కావాలని చెప్పడంతో వివేకానంద చౌరస్తాలో వెంటనే స్థలం చూపి ఆయన జయంతి సందర్భంగా గురువారం భూమిపూజ చేయడం హర్షించదగ్గ విషయం. ఇందులో ముందుండి ఆ మహనీయుని విగ్రహం నెలకొల్పడానికి ముందుకు వచ్చిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే వనపర్తి లో మరికొందరు మహనీయుల విగ్రహాలు వెంటనే ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక తరుపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారి అనుచరులతో పాటు అన్ని వర్గాల నాయకులతో పాటు అఖిలపక్ష ఐక్యవేదిక పాల్గొన్నది.

పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం

టీ మీడియా, అక్టోబర్ 17, మహానంది:పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యమని టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూ.30లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి చంద్రమౌళిశ్వర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, అధికారులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే కూటమి లక్ష్యం..

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల, పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెంచులక్ష్మి గూడెం గిరిజనుల కష్టాలు

టీ మీడియా, అక్టోబర్ 17, మహానంది:అల్పపీడన ప్రవాహంతో మహానంది మండలంలో కురుస్తున్న వర్షాలకు మహానంది సమీపంలోని చెంచు లక్ష్మి గూడెంలోని గిరిజనులు అవస్థలు పడుతున్నారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, వంట చేసుకోవడానికి కూడా వీలు లేదని, పస్తులతో ఉంటున్నామన్నారు. వర్షాలకు అడవికి వెళ్లి వంట చెరుకు తెచ్చుకునేందుకు కూడా వీలు కావడం లేదని, గుడిసెలు జొములు పారాయని, రాత్రులు కంటిమీదగా కునుగు లేకుండా జాగారం చేస్తున్నామన్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని,తమకు నివాసయోగ్యమైన ఇండ్లను ప్రభుత్వం కట్టించి ఇవ్వాలని కోరుతున్నారు.

ఆత్మగౌరవంతో కూడిన ప్రజాపాలనకు పట్టం

-ఫ్లెక్సీలకు,టెంకాయలు కొట్టుడు బీఆర్ఎస్ కే పరిమితం

-ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, అక్టోబరు 17, వనపర్తి బ్యూరో : రామాయణం మహాకావ్యం రాచించడం ద్వారా సమాజానికి మానవ సంబంధాల విలువలను పరిచయం చేసిన మహర్షి వాల్మీకి స్ఫూర్తి ప్రాధాత అనీ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు.గురువారం వాల్మీకి జయంతి పురస్కరించుకొని మొదటగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఐ.డి.ఓ.సీ లో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసినివాళులు అర్పించారు.అనంతరం వివేకానంద చౌరస్తా లో వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మనుషులు సత్పవర్తన, సన్మార్గంలో అలవర్చుకోవడం మహర్షులవుతారనడానికి మహర్షి వాల్మీకి జీవితం తర్కాణం అన్నారు.ఆత్మగౌరవంకు విలువనివ్వని గత బీఆర్ఎస్ నియంతపాలన కు ప్రజలు చరమగీతం పాడారని గుర్తుచేశారు.బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు కేవలం టెంకాయలు, కొట్టుడు,ఫ్లెక్సీలు కట్టడానికే పరిమితమయ్యాయని దుయ్యబట్టారు.వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు స్థలం మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ఇచ్చిన,పది సంవత్సరాల కాలంలో విగ్రహంను ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారనీ ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో 80 శాతం పూర్తి అయిన సాగునీటి ప్రాజెక్టులకు కన్నాలు పెట్టి,రైతులకు తానే నీరందించామని చెప్పుకోవడం విడ్డురంగా ఉందన్నారు.2014 నుండి 2023 వరకు వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల పై తాను రాజీవ్ గాంధీ చౌరస్తాలో చర్చకు సిద్ధమని తాము చేపట్టిన భూతద్దపు అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ వీసిరారు.

పాత విఆర్ఓ వ్యవస్థను పునరుద్ధరించాలి

-రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం

టీ మీడియా, అక్టోబరు 17, వనపర్తి బ్యూరో : తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికే ఉపేంద్రరావు ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులు విఆర్వోలు 200 మంది కలిసి గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డిని కలిసి పాత రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పటిష్టంగా ఉన్న గ్రామ రెవెన్యూ వ్యవస్థను గత బారాస ప్రభుత్వం చిన్న భిన్నం చేసిందని మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గ్రామ రెవెన్యూ వ్యవస్థను పటిష్ట పరచాలని తమ ద్వారా తెలియజేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ వ్యవస్థ అవసరమని పాత పద్ధతిలోనే విఆర్ఓ పోస్టింగ్ ఇవ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడల్లోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలి

-ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 17, వనపర్తి బ్యూరో : ప్రతి విద్యార్థికి ఉన్నత చదువుతోపాటు క్రీడల్లోను నైపుణ్యత ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలను ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే రాష్ట్ర జాతీయస్థాయిలోను మంచి గుర్తింపు ఉంటుందని విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని తల్లిదండ్రులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నత చదువులు అభ్యసించి మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా క్రీడా శాఖ అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి రాష్ట్రస్థాయి గుర్తింపును తీసుకొస్తా

టీ మీడియా, అక్టోబర్ 17, వనపర్తి బ్యూరో : వనపర్తి గ్రంథాలయంకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి గ్రంథాలయ చైర్మన్ గా నూతనంగా ఎంపికైన గోవర్ధన్ సాగర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తిలో ఉన్నటువంటి గ్రంథాలయా అభివృద్ధి కొరకు కోటి రూపాయలు స్టఫాడ్ ఫండ్స్ ను కేటాయించామన్నారు.రెండు రోజులలో ప్రొసీడింగ్ కాపీని గ్రంథాలయ చైర్మన్ కు అందజేస్తామన్ని అన్నారు. గ్రంథాలయంలో ఉన్నటువంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రంథాలయాన్ని రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చూస్తాం అని హామీ ఇచ్చారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

టీ మీడియా ,అక్టోబర్ 17, పెద్దదోర్నాల :పెద్ద దోర్నాల నటరాజ్ సెంటర్లో.ఆదికవి వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడు వెలిసిన ఆదికవి మహా ఋషి వాల్మీకి జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పులతో అలంకరణలు చేస్తూ పెద్ద ఎత్తున పూజలను నిర్వహించారు .అనంతరం తీర్థ ప్రసాదములు. కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ. వి. మహేష్ మాట్లాడుతూ.. ఆదికవి వాల్మీకి మహర్షి ఆదర్శప్రాయుడిగా మహోన్నతమైన జీవితాన్ని గడిపారని అన్నారు. వాల్మీకి రామాయణాన్ని రచించారని, రామాయణం ఒకసారి చదివితే సేవా మార్గంలో ఎలా నడవాలో తెలుస్తుందన్నా రు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఏరువ. మల్లికార్జున్ టి. ఎన్. టి . యు. సి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి.ఆర్ఐ. మండ్ల ప్రసాదు. డాక్టర్ అరుణ్ కుమార్.వాల్మీకి బోయ కులసంఘం నేతలు, భోగ్యం.పుల్లయ్య. కన్నెగంటి శీను. ఎం. రమణయ్య. ఎం వెంకట రంగయ్య. స్వామి. మీనిగా కాశి రాములు. వాల్మీకి నాయకులు. పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అడ్వాన్స్ బుకింగ్ కాలపరిమితి కుదింపు

టీ మీడియా ,అక్టోబర్ 17,న్యూఢిల్లీ : టికెట్ అడ్వాన్స్ బుకింగ్ కాలపరిమితిని 120 నుండి 60 రోజులకు తగ్గిస్తున్నట్లు రైల్వే బోర్డు గురువారం ప్రకటించింది. నూతన కాలపరిమితి నవంబర్ 1 నుండి అమ ల్లోకి వస్తుందని దక్షిణ రైల్వే సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ నిబంధన కేవలం ముందుగా బుక్ చేసుకునే రైల్వే టికెట్లకు మాత్రమే వర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్‌తో సహా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు నూతన కాలపరిమితి వర్తించదని అన్నారు.గతంలో టికెట్ అడ్వాన్స్ బుకింగ్ కాలపరిమితి 90రోజులుగా ఉండేది. తర్వాత 120 రోజులకు పెంచారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సుతో ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కాలపరిమితిని 60 రోజులకు తగ్గించినట్లు తెలిపారు.

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

-రాష్ట్రంలో ఐదురోజులు వర్షాలు..!

టీ మీడియా,అక్టోబర్ 17,హైదరాబాద్ :తెలంగాణలో రాబోయే ఐదురోజులు వానలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర కోస్తా, తమిళనాడులో కేంద్రీకృతమైన అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితలం ఆవర్తనం కొనసాగుతుందని.. సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతి దిశకు వంగి ఉందని పేర్కొంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఈ నెల 20 వరకు ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. దాని ప్రభావంతో 22 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని.. ఆ తర్వాత వాయువ దిశగా పయనిస్తూ మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది.రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని.. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలతో పాటు వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, నారాయణపే, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలుపడుతాయని ఐఎండీ అంచనా వేసింది.

ఏపీలో టీడీపీకి షాక్..

-వైసీపీలో చేరిన రాష్ట్ర నాయకుడు

టీ మీడియా,అక్టోబర్ 17,అమరావతి : ఏపీలో అధికార తెలుగుదేశంపార్టీకి షాక్ తగిలింది. ఎన్నికలు జరిగి నాలుగు నెలలు కాకముందే ఆ పార్టీకి చెందిన కీలక నాయకుడు వైసీపీతీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మదునూరి మురళీకృష్ణంరాజు గురువారం వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. తాడేపల్లి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మురళీకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వైఎస్ జగన్ నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి, మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, నాయకులు పాల్గొన్నారు.

ఏపీ సీఎస్‌కు నలుగురు ఐఏఎస్‌ల రిపోర్టు

టీ మీడియా,అక్టోబర్ 17,అమరావతి : డీవోపీటీ ఆదేశాల మేరకు నలుగురు ఐఏఎస్ అధికారులుగురువారం ఏపీలో రిపోర్టు చేశారు. తెలంగాణ హైకోర్టు డీవోపీటీ ఆదేశాలపై జోక్యం చేసుకునేందుకు నిరాకరించడంతో తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రోస్ వాణీ ప్రసాద్ , వాకాటి కరుణ ఏపీ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్‌ను కలిసి రిపోర్టు చేశారు.మరోవైపు ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్ అధికారులు సృజన, హరికిరణ్, శివశంకర్‌లు బుధవారమే హదరాబాద్‌కు వచ్చి సీఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు. కేంద్రం ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఆలిండియా సర్వీసు అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాల్లో చేరాల్సిందేనంటూ కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ ఉత్తర్వులు ఇచ్చింది.అయితే ఈ ఉత్తర్వులు ఆపాలని కోరుతూ తెలంగాణలో పనిచేస్తున్న ఐఏఎస్‌లు హైకోర్టుకు వెళ్లారు. క్యాట్ ఇచ్చిన ఉత్వర్వుల్లో జోక్యం చేసుకోబోమని హైకోర్టు తేల్చిచెప్పడంతో ఆమ్రపాలి కాట, రోనాల్డ్ రోస్, వాణీ ప్రసాద్, వాకాటి కరుణ ఏపీకి వెళ్లి సీఎస్‌కు రిపోర్టు చేశారు.

రామాయణన్ని రచించిన జ్ఞాననిధి వాల్మీకి

-మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి

టీ మీడియా, అక్టోబరు 17, వనపర్తి బ్యూరో : సమాజ సమూల మార్పుకు గురువు మహర్షి వాల్మీకి.రామాయణ మహాకావ్యాన్ని రచించిన జ్ఞాననిధి వాల్మీకి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేటగాడిగా జీవితాన్ని ప్రారంభించి ప్రేమాప్యాయతలను సమాజానికి పంచి రామాయణ మహాకావ్యాన్ని అందించిన తపస్వి వాల్మీకి మహర్షి అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన ఘనంగా నివాళులు అర్పించారు.వాల్మీకి మహర్షి జీవితం అదర్శనీయమని ఆయన చూపిన మార్గంలో ముందుకు పయనించి సామాజిక రుగ్మతలను తొలగించి అసమానతలు లేని సమాజాన్ని భక్తిప్రత్తుల సమాజాన్ని అందించినపుడే వాల్మీకి ఘన నివాళి అని అన్నారు.షాపూర్ గ్రామములో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా ఆయనకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు.

ఆర్టీసీ షాపులు ఏర్పాటు ఉపసంహరించుకోవాలి

టీ మీడియా, అక్టోబర్ 17, వనపర్తి బ్యూరో : వనపర్తి కొత్త బస్టాండ్ దగ్గర నూతనంగా షాపు ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చినటువంటి అనుమతిని ఆర్టీసీ డిపో వెంటనే ఉపసంహరించుకోవాని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల రద్దీగా ఉండే ఏరియాలో టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నాయి. గతంలో రోడ్డు విస్తరణ భాగంగా గోడలను తొలగిస్తే వాటిని ఆర్టీసీ అధికారులు రోడ్డు విస్తరణకి వ్యతిరేకంగా అడ్డుపడడం జరిగింది. ఇక్కడ ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని చెప్పిన ఈ రోజేమో కొత్తగా షాపులు పర్మిషన్ ఇవ్వడం వల్ల ప్రజలకు ఇంకా ఇబ్బందికరంగా ఉంటుంది. కావున వెంటనే ఉపసంహరించుకోవాని ఆర్టీసీ డిపో అధికారులకి స్థానిక ప్రజలు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు

-ప్రారంభించిన ఎమ్మెల్యే

టి మిడియా, అక్టోబర్ 17, కౌకుంట్ల : అప్పంపల్లి లో కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తూ ఎమ్మెల్యే మాట్లాడుతూ..రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని, ధాన్యం సేకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంలో పంటను కల్లలలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారిని, తమ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇది రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు.ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఈ సీజన్ నుండి సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇస్తామని, గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 మద్దతు ధర, సాధారణ రకానికి 2300 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని, గతంలో తరుగు పేరిట ఐదు కిలోలు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వద్ద దోచుకుందని విమర్శించారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదంతో రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం అప్పంపల్లిలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రధాన రహదారి నిర్మాణానికి భూమి పూజ చెసిన ఎమ్మెల్యే జి. మధుసూదన రెడ్డి.

ముదిరాజ్ కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం

- పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 17, వనపర్తి బ్యూరో : ఘనపూర్ మండలము మామిడిమాడ గ్రామములో ముదిరాజ్ కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల కోసం కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చెరువులను మరమ్మతు, చేపపిల్లల పంపిణీ,కులవృత్తి కోసం అవసరమైన ఆధునిక పనిముట్లు ఇచ్చి ప్రోత్సహించింది అని ప్రత్యేక ఫిషరీస్ కళాశాల ఏర్పాటు చేసి ప్రత్యేక శిక్షణ ద్వారా నిపుణులను తయారు చేయడం జరిగింది అని అన్నారు. గత ప్రభుత్వ హయాములో ముదిరాజు కమ్యూనిటీ భవన నిర్మాణ కోసం 4.50లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో ఇంకా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పండుగ.సాయన్న విగ్రహానికి నిరంజన్ రెడ్డి నివాళులు.ఇటీవల షాపూర్ గ్రామములో ఏర్పాటు చేసిన పండుగ సాయన్న విగ్రహాన్ని సందర్శించి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,మాజీ జెడ్పీటీసీ సామ్య నాయక్, రాళ్ళ.కృష్ణయ్య,బాలాంజనేయులు గౌడ్,మన్నెం గౌడ్, లక్షమయ్య, కృష్ణయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

-కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, అక్టోబరు17, వనపర్తి బ్యూరో : ఇప్పటికే ప్రజలు ఎవరైనా ఎల్ ఆర్ ఎస్ కు దరఖాస్తు చేసుకుని ఉండి అప్రూవల్ మెసేజ్ పొందినట్లు అయితే వెంటనే డబ్బు చెల్లించి అనుమతి పొందాలని సూచించిన జిల్లా కలెక్టర్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక

బాధితులకు అండగా హైడ్రా చీఫ్

-పరిహారం ఇప్పిస్తాం

-బిల్డర్ల చేతిలో మోసపోయినట్లు గుర్తింపు

టీ మీడియా, అక్టోబర్ 17,హైదరాబాద్ :అక్రమణ బాధితులకు అండగా ఉండాలని హైడ్రా చీఫ్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. బిల్డర్ల మాయ మాటలతో ఇండ్లు కొని చాలామంది మోసపోయినట్టు గుర్తించారు. అలాంటి ఇండ్ల కూల్చివేతలతో పూర్తిగా నష్టపోయిన నిర్వాశితులకు నష్టపరిహారం అందించే దిశగా ఆయన చొరవ తీసుకుంటున్నారు. ఇటీవల వివాదాస్పదమైన పటేల్‌గూడ నిర్మాణాల కూల్చివేతకు సంబంధించి సోషల్‌మీడియాలో ఓ వ్యక్తి లేవనెత్తిన అంశంపై కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పటేల్‌గూడలో ఓ ఇంట్లో యజమాని గృహప్రవేశం చేసిన ఆరు రోజులకే ఆ ఇంటిని కూల్చేశారని, ఇప్పటికీ ఆ శిథిలాలు అలాగే ఉండటంతో దాని యజమాని నిత్యం వచ్చి చూసుకుని కుంగిపోతున్నట్లు ట్విట్టర్‌లో ఓ వ్యక్తి హైడ్రాను ట్యాగ్ చేస్తూ పోస్ట్ పెట్టాడు.. దీనిపై హైడ్రా చీఫ్ రంగనాథ్ స్పందించారు. బిల్డర్ల మాయజాలంతో మోసపోయిన వారికి పరిహారం ఇప్పించేందుకు ప్రయత్నిస్తాం అని స్పష్టం చేశారు.

ఒకచోట పర్మిషన్.. మరోచోట నిర్మాణం..

'నా ప్లాట్‌కి అనమతి తీసుకుని నీ ప్లాట్‌లో ఇల్లు కడితే చూస్తూ ఊరుకుంటావా? ఇక్కడ జరిగిందీ అదే. అప్రూవల్ తీసుకున్నది, రిజిస్ట్రేషన్ చేసింది, కోర్టులో స్టే ఆర్డర్ తెచ్చుకున్నది పటేల్‌గూడలోని సర్వే నెం.6లో ఉన్న భూమికి. కానీ నిర్మాణాలు చేపట్టింది మాత్రం సర్వే నెం.12లోని భూమిలో. సర్వే నెం.12ను సర్వే నెం.6గా నమ్మించి, మోసం చేసిన బిల్డర్‌ని డబ్బు అడగాలి. అక్కడ శిథిలాలు తొలగించకపోవడానికి హైకోర్టు ఇచ్చిన స్టే ఆర్డర్ కారణం' అంటూ వ్యాఖ్యను పోస్టు చేస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను ట్యాగ్ చేశారు. దీనిపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు.

పంచాయితీ సెక్రట్రీని తొలగించాం..

'పటేల్‌గూడ సర్వే నెం.12లో నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన పంచాయతీ సెక్రటరీ చాలా రోజుల క్రితమే సస్పెండ్ అయ్యారు. ఇలాంటి మోసాలు చేసిన బిల్డర్లను అరెస్టు చేయడంతో పాటు ప్రాసిక్యూట్ చేయాలి. అతడి ఆస్తులను ఎటాచ్ చేయాల్సిందే. ఇలాంటి బిల్డర్ల చేతిలో మోసపోయిన సామాన్యులు ఎవరైనా స్థానిక పోలీసుస్టేషన్లలో ఫిర్యాదు చేస్తే

ఉన్నట్లు హైడ్రా అధికారులు అనుమానిస్తున్నారు. ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్లను కబ్జా చేస్తున్న వీళ్లు వాటిలో ఇళ్లు కట్టేందుకు అవసరమైన అనుమతులు తీసుకోవడానికి బోగస్ సర్వే నెంబర్లు వాడుతున్నట్లు ప్రాథమిక ఆధారాలు సేకరించారు. సమీపంలో ఉన్న సాధారణ పట్టా భూమి సర్వే నెంబర్లు ఎఫ్‌టీఎల్‌కి సంబంధించినవి అన్నట్లు నమ్మించి కథ నడిపిస్తున్నారు. ఈ విషయాలు తెలియక ఆ ఇళ్లు, ప్లాట్, వారికి హైడ్రా అండగా ఉంటుంది. అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తుంది' అని ప్రకటించారు.

జలవనరులను ఆక్రమించింది బిల్డర్లే %ొ %రాజధానిలోని జలవనరుల్ని ఆక్రమించిన వారిలో బిల్డర్లే అత్యధికంగా ఫ్లాట్స్‌ను ఖరీదు చేస్తున్న సామాన్యులు మోసపోవడంతో పాటు ప్రభుత్వం విభాగాలు చర్యలు తీసుకున్నప్పుడు సర్వం కోల్పోతున్నారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కీలక నిర్ణయం తీసుకుంది.

పెరిగిన హైడ్రా అధికారాలు

ఇప్పటి వరకు జీహెచ్ఎంసీకి ఉన్న రోడ్లు, డ్రెయిన్లు, జలవనరులు, ఖాళీ ప్రదేశాలు, పబ్లిక్ పార్కులు, పబ్లిక్ స్ట్రీట్స్ తదితరమైన వాటి రక్షణ బాధ్యతను ప్రభుత్వం హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అస్సెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) కమిషనర్‌కు అప్పగించింది. జీహెచ్ఎంసీ యాక్ట్‌లోని సెక్షన్ 374బి మేరకు ఈ అధికారాలను బదలాయించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు మునిసిపల్ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వు జారీ చేశారు. హైడ్రాకు ఈ అధికారాలు అప్పగించేందుకే జీహెచ్ఎంసీ యాక్ట్ -1955లో 374 బి సెక్షన్‌ను ఇటీవల కొత్తగా చేర్చగా, సంబంధిత ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలపడం తెలిసిందే. దీంతో విపత్తు నిర్వహణ పనులతో పాటు జీహెచ్ఎంసీకి, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఆస్తుల పరిరక్షణ బాధ్యతల్ని కూడా హైడ్రా నిర్వహిస్తుంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు వృత్తిపర నైపుణ్యమున్న ప్రత్యేక ఏజెన్సీఅవసరమని భావించిన ప్రభుత్వం హైడ్రాకు జీహెచ్ఎంసీకున్న అధికారాలను బదలాయించింది. దేశంలోని అతిపెద్ద మునిసిపల్ కార్పొరేషన్లలో ఒకటైన హైదరాబాద్‌లో లంగ్‌స్పేసెస్‌గా ఉన్న పార్కులు, సరస్సులు తదితరమైనవి కబ్జాల పాలు కాకుండా కాపాడుకోవాల్సిన అవసరమున్నందున ప్రత్యేక ఏజెన్సీ అవసరమని ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విపత్తు నిర్వహణకు కూడా సహాయకంగా ఉంటుందని పేర్కొంది. రెండు బాధ్యతలు హైడ్రా నిర్వహిస్తుందని తెలిపింది.

అక్రమణలదారులకు మేమే నోటీస్ లు ఇస్తాం..

మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై స్పందించిన రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు.జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు.

పోడు భూముల విషయంలో -అత్యుత్సాహం ప్రదర్శించవద్దు : మంత్రి సీతక్క

టీ మీడియా ,అక్టోబర్ 17,కొమురం భీమ్ ఆసిఫాబాద్ : పోడు భూముల విషయంలో అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని మంత్రి సీతక్క సూచించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ%ొ% ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాటయోధుడు కొమురం భీమ్ అన్నారు. ఆయన లేకపోతే తన ఉనికి లేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లక్షా అరవై వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. పోడు భూముల విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించారు. గిరిజనులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో జోడేఘాట్‌కు వస్తారన్నారు. అటవీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కులగణన జరుగుతోందని%ొ% అధికారులకు అందరూ సమాచారం ఇవ్వాలని సూచించారు. నాయక్ పోడు తెగలు మైదాన ప్రాంతాల్లో ఉన్నారని, కాబట్టి అధికారులు వాస్తవ నివేదికను తయారు చేయాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ముందుకు వెళతామన్నారు.

బదిలీపై వెళుతున్న కార్యదర్శికి ఘన సన్మానం

టీ మీడియా ,అక్టోబర్ 17, పెద్ద దోర్నాల:పెద్ద దోర్నాల పంచాయతీగ్రామ కార్యదర్శిగా పనిచేసిన మోహన్ రావు కు ఇటీవల బదిలీపై వెళుతున్న సందర్భంగా గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్. గ్రామ సచివాలయ సెక్రెటరీ. సిబ్బంది అన్ని రాజకీయ పార్టీ నాయకులు. గ్రామస్థులు ఆధ్వర్యంలో గురువారము ఘనంగా సత్కరించారు. మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఇక్కడ విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న మోహన్ రావుకు నూతన వస్త్రాలు బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్. చిత్తూరి హారిక. మాట్లాడుతూ.. గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా గత రెండున్నర సంవత్సరాలుగా మోహన్ రావువిధులు నిర్వహించి గ్రామ అభివఅద్ధికి ఎంతగానో కఅషి చేశారని అన్నారు. అలాంటి వ్యక్తి ఇటీవల బదిలీపై వెళ్లడం ఒకపక్క బాధాకరం మరోపక వృత్తి పట్ల బదిలీపై వెళ్లడం సంతోషకరంగా ఉన్నదని అన్నారు. గ్రామాభివఅద్ధికి కఅషి చేసినందుకు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం ప్రకటించారని గ్రామపంచాయతీ సిబ్బంది అతనికి భూకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి, నూతన వస్త్రాలు వారికి బహుకరించి శాలతో ఘనంగా సత్కరించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో . ఎంపీపీ గుమ్మ పద్మజభర్త గుమ్మ ,యల్లేసు.వైయస్సార్ మండల కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి. టిడిపి నాయకులు రామ్ శెట్టి కృష్ణ. బోల్ల సుబ్బారెడ్డి.జనసేన నాయకులు. గుర్రాల ప్రసాదు. పంచాయతీ సెక్రెటరీ. కృప చారి. బ్రహ్మచారి. రంగయ్య. సునీత. రమణా రెడ్డి. రాజేష్ కుమార్. కొర్ర.లక్ష్మి నాయక్. బండారు. సుబ్బనారాయణ. ఉపాధ్యాయులు. కిషోర్ కుమార్. మందగిరి వర్ధన్ . ఏ.ఎన్.ఎం.నాగలక్ష్మి. మాజీ సర్పంచ్ యక్కండి లింగారెడ్డి.పంచాయితీ సిబ్బంది, గ్రామపంచాయతీ వర్కర్స్. గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖాన అంటే ఇట్లా ఉండాలే

-10 నెలల్లో101 కిడ్నీ మార్పిడి సర్జరీలు

-నిమ్స్ హాస్పిటల్ అరుదైన రికార్డు

టీ మీడియా, అక్టోబర్ 17, హైదరాబాద్: 10 నెలల్లోనే వందకుపైగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసిన ప్రభుత్వ ఆసుపత్రిగా నిమ్స్ హాస్పిటల్ అరుదైన రికార్డు సొంతం చేసుకుంది. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకూ 101 కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేశామని నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప వెల్లడించారు. ఇందులో 55 కిడ్నీలను బాధిత పేషెంట్ల కుటుంబసభ్యులు డొనేట్ చేయగా, ఇంకో 46 కిడ్నీలను బ్రెయిన్ డెత్ కేసుల నుంచి సేకరించి పేషెంట్లకు అమర్చామని ఆయన తెలిపారు. ఇవిగాకుండా 4 లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు, ఒక హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ కూడా చేశామని ఆయన వెల్లడించారు. ఈ సర్జరీలు అన్నీ ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచితంగా చేశామన్నారు. పేషెంట్లకు అవసరమైన మెడిసిన్ కూడా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలకు అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా పూర్తి సహకారంతో తాము ఈ ఘనత సాధించగలిగామన్నారు. ఆరోగ్యశ్రీ కింద ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్యాకేజీల ధరలను కూడా సవరించడంతో, పేషెంట్లకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను కల్పించగలుగుతున్నామని ఆయన తెలిపారు. ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసిన నిమ్స్ డాక్టర్లు, సిబ్బందిని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా అభినందించారు. నిమ్స్‌తో పాటు, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్‌లోనూ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీలు చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. అవసరమైన పేషెంట్లకు ప్రభుత్వ దవాఖాన్లలో ఉచితంగా అవయవమార్పిడి సర్జరీలు చేయిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను సవరించి, ట్రాన్స్‌ప్లాంటేషన్ పేషెంట్లకు జీవితకాలం అవసరమైన మెడిసిన్‌ను ఉచితంగా అందజేస్తున్నామని మంత్రి గుర్తు చేశారు.

పట్టాలు తప్పిన అగర్తల

-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు

-పలువురికి గాయాలు

టీ మీడియా ,అక్టోబర్ 17, గౌహతి: అగర్తల-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పింది. రైలు ఇంజిన్, ఎనిమిది కోచ్‌లు ఒక పక్కకు ఒరిగిపోయాయి. రైలు ప్రమాదంలో పలువురు గాయపడ్డారు. అస్సాంలోని దిబోలాంగ్ రైల్వే స్టేషన్ సమీపంలో ఈ సంఘటన జరిగింది. త్రిపుర రాజధాని అగర్తల నుంచి మహారాష్ట్ర రాజధాని ముంబైకి వెళ్తున్న అగర్తల-లోక్‌మాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. గురువారం మధ్యాహ్నం 3:55 గంటలకు అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్ వద్ద పట్టాలు తప్పింది. లుండింగ్, బాదర్‌పూర్ హిల్ సెక్షన్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. రైలు ఇంజిన్‌తోపాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పి ఒక వైపునకు ఒరిగిపోయాయి. ఈ సంఘటనలో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు.కాగా, యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ సంఘటన స్థలానికి చేరుకున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైలు ఇంజిన్, ఎనిమిది బోగీలు పట్టాలు తప్పినట్లు వివరించారు. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులు గాయపడినట్లు అధికారులు తెలిపారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ నష్టం నమోదు కాలేదని చెప్పారు. ఈ సంఘటన నేపథ్యంలో లుమ్‌డింగ్-బాదర్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలను నిలిపివేసినట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ సేవలు విస్తరిస్తాం

-గౌరవాధ్యక్షులు నారాయణ

టీ మీడియా ,అక్టోబర్ 17,చల్లపల్లి (కృష్ణా జిల్లా) : చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించి పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు కె నారాయణ తెలిపారు. కృష్ణా జిల్లా చల్లపల్లిలోని చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రాన్ని ఆయన గురువారం పరిశీలించి అక్కడ జరుగుతున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కొండాపూర్‌లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో సిఆర్ ఫౌండేషన్ నడుస్తుందని తెలిపారు. 85 గదులు, రెండు డార్మెటరీలలో పేదవారికి ఆరోగ్య కేంద్రాలు, ఉపాధి శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం విడిపోయిన నేపథ్యంలో ఇదే తరహాలో ఆంధ్ర రాష్ట్రంలోనూ సిఆర్ ఫౌండేషన్ స్థాపించి ఇక్కడ కూడా సేవలను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పుట్టిన చంద్ర రాజేశ్వరరావు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని, పేద ప్రజల పక్షాన నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు అక్కినేని చంద్రరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, మహిళా సమైక్య జిల్లా నాయకులు మల్లు పెద్ది రత్నకుమారి, కంఠంనేని జ్యోత్స్న దేవి పాల్గన్నారు

13వ రోజుకు చేరిన జూనియర్ డాక్టర్ల ఆమరణ నిరాహారదీక్ష

టీ మీడియా ,అక్టోబర్ 17,కోల్ కత్తా : పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రైనీ మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరాహార దీక్ష గురువారం నాటికి13వ రోజుకు చేరుకుంది. మృతి చెందిన డాక్టర్‌కు న్యాయం చేయాలని, కార్యాలయంలో భద్రత కల్పించాలని, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిని ఆ పదవి నుంచి తొలగించాలని జూనియర్ వైద్యులు ప్రభుత్వం ముందు డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు నిరాహార దీక్ష చేస్తున్న ఆరుగురు వైద్యులు ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఎనిమిది మంది వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు.మృతి చెందిన మహిళా డాక్టర్‌కు న్యాయం చేయాలని, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని వైద్యులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులు మరియు వైద్య కళాశాలలకు కేంద్రీకృత రెఫరల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, బెడ్‌ల ఖాళీ పర్యవేక్షణ వ్యవస్థను ప్రవేశపెట్టడం, , ఆన్-కాల్ రూమ్‌లు మరియు పని ప్రదేశాల్లో వాష్‌రూమ్‌ల కోసం అవసరమైన నిబంధనలను నిర్ధారించడానికి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు ఆసుపత్రుల్లో పోలీసు భద్రత, మహిళా పోలీసుల సంఖ్యను పెంచాలని, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తల పోస్టులను వేగంగా భర్తీ చేయాలని వారు కోరుతున్నారు.

3 నెలల్లో లక్ష పెళ్లిళ్లు

తెలుగు రాష్ట్రాల్లో హడావుడి మొదలు

టీ మీడియా, అక్టోబర్ 17, హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పెళ్లిళ్ల హడావుడి మొదలైంది. కానీ మంచి ముహూర్తాలు చాలా తక్కువగా ఉన్నందువల్ల ప్రీ బుకింగ్స్ ఊపందుకున్నాయి . 3 నెలల్లో లక్ష వివాహాలు జరగనున్నాయి. ఈ వివాహ సీజన్ అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ఉంది. ఈ కారణంగా వివాహాల కోసం ఫంక్షన్ హాల్స్, దేవాలయాలకు భారీగా డిమాండ్ పెరిగింది. జ్యోతిష్కులు చెప్పిన ప్రకారం, ఈ ఏడాది చాలా తక్కువ శుభ ముహూర్తాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవిలో ఎలాంటి ముహూర్తాలు లేకపోవడంతో వివాహాలు జరగలేదు. ఇప్పుడు అందుబాటులో ఉన్న మంచి ముహూర్తాలు అక్టోబర్ 16, 18, 24, 27, నవంబర్ 3, 7, 8, 9, 10, 13, 14, 17, 25, డిసెంబర్ 4 నుంచి 7 వరకు ఉన్నాయి. ఈ తేదీల్లో నవంబర్ 8, 10, డిసెంబర్ 6 అత్యంత శుభ ముహూర్తాలుగా ఉన్నాయి.మంచి తేదీల్లో పెళ్లి చేసుకోవాలనుకున్న కుటుంబాలు హాల్స్ లేదా ఫంక్షన్ ప్లేస్ లభించకపోతే ఇతర ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివాహాల సంఖ్య ఎక్కువగా ఉండడంతో, కొంత మంది పూజారులు ఒకే రోజు రెండు పెళ్లిళ్లను కూడా జరుపుతున్నారు. వివాహాల సీజన్ కావటంతో ఫొటోగ్రఫీకి సైతం భారీ డిమాండ్ ఏర్పడింది. మధ్యతరగతి కుటుంబాలకు ఫంక్షన్ హాల్ ధరలు కట్టుకోవడం కూడా కష్టంగా మారింది. హైదరాబాద్‌లో హాల్ ధరలు అధికంగా ఉండడంతో కొందరు కుటుంబాలు తమ వివాహ వేడుకను వధువు ఇంట్లో జరిపేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇంకా కొంతమంది తమ పెళ్లిళ్లను కమ్యూనిటీ భవనాల్లో లేదా ఇళ్ల ముందు ఖాళీ ప్రదేశాల్లో జరుపుతున్నారు.

మొదటి పేజీ తరువాయి....

గ్రూప్-1 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్రంలో తొలిసారిగా గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతుండడంతో.. పరీక్షల నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, పుకార్లకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని మహేందర్ రెడ్డి సూచించారు.

లక్కీడ్రా స్కీమ్ మోసాలు చేసిన నిందితులు అరెస్ట్

-రిమాండ్ కు తరలించిన ఎస్ఐ పబ్బతి రమేష్.

టీ మీడియా, అక్టోబర్ 17 ,చిన్నంబావి:చిన్నంబావి అడ్డదారిలో లక్షాధికారి కావాలని కొందరు కలలుగంటారు.ఆ కలలను సహకారం చేసుకోవాలని వారు ఎంతటి వరకైనా తెగిస్తారు.అలాంటివారు కేవలం దళిత, బహుజనుల అమాయక ప్రజలనే టార్గెట్ చేసుకొని మోసాలకు పాల్పడుతూ లక్ష అధికారులు అవుతుంటారు. ఇలాగే 2021లో కొందరు కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో షణ్ముఖ ఏజెన్సీ పేరుతో ఎలాక్ట్రానికి మీడియా రిపోర్టర్లు లక్కీడ్రా స్కీమ్ లు నిర్వహించి లక్ష్యాధికారులయ్యారు.కట్టడి చేయాల్సిన అప్పటి పోలీసులు ముడుపులకు ఆశపడి సహకరించారు.వారి పై డీజీపీ వరకు ఫిర్యాదులు ఉన్నాయి. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు.అయితే అందరు పోలీసులు ఒకేలా ఉండరు.కొందరు సిన్సియర్ గా విధులు నిర్వహించే ఎస్ఐలు కూడా ఉంటారు. అలాంటి వారు ఇలాంటి లక్కీ డ్రా స్కీమ్ లను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించారు. ఇప్పుడు ఇదే జరిగింది. వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలో కొందరు 2022 లో తిరుమల ఎంటర్ ప్రైజెస్ లక్కీ డ్రా స్కీమ్ లు నిర్వహించారు. వేల మంది అమాయక ప్రజలతో నెలకు వెయ్యి రూపాయల చొప్పున 16 నెలలు డబ్బులు కట్టించుకొని మోసాలకు పాల్పడ్డారు. చర్యలు తీసుకోవాల్సిన అప్పటి పోలీస్ అధికారులు ముడుపుల అవతారం ఎత్తారు. దీనితో బాధితులు ప్రస్తుతం ఉన్న చిన్నంబావి పోలీస్ స్టేషన్ ఎస్సై పబ్బతి రమేష్, కు ఫిర్యాదు చేశారు. దీనితో వారు విచారణ చేపట్టారు. దీనికి కారకులైన వారిపై 420,406,%=/ఙ120దీ, ఖ్రజ 7ూూ% సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందుతులైన ఎ1 తిరుమలేష్ వెల్టూరు, ఎ2 కాటం నిరంజన్ సోమశిల, ఎ3 ఎండి ఖాదర్ పాషా కూడికీళ్ల, ఎ4 పసుపుల రంజిత్ కుమార్ చిన్నంబావి మాజీ సర్పంచ్, ఎ5 బడికల లక్ష్మణ్ అయ్యవారిపల్లి కి చెందిన వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించారు. కేసును మరింత దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

ఇంటి నుండే అభిషేకం

-తెలంగాణ ఆలయాల్లో సరికొత్త విధానం

టీ మీడియా, అక్టోబర్ 17, హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమైన దేవాలయాల్లో సేవలను బుక్ చేయడం ఇప్పుడు మరింత సులభతరంగా మారింది. ఈ సేవలు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉండనున్నాయి. దీని ద్వారా భక్తులు ఇంటి వద్ద నుంచే తమ పూజలు, హాల్ బుకింగ్స్ వంటి అవసరాలను పూర్తి చేసుకోవచ్చు. రాష్ట్రంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, వరంగల్‌లోని రుద్రేశ్వర ఆలయం (రామప్ప దేవాలయం), వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం శివ ఆలయం వంటి ప్రసిద్ధ దేవాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి.అనేక ప్రసిద్ధ దేవాలయాలు ఇప్పుడు తమ సేవలను ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునే సౌకర్యాన్ని అందిస్తున్నాయి. భక్తులు తమకు కావాల్సిన పూజలను లేదా వివాహాల కోసం హాల్‌లను ముందుగానే బుక్ చేసుకోవచ్చు. ఈ విధానం భక్తులకు చాలా సౌలభ్యంగా ఉంటుంది, ముఖ్యంగా శుభ ముహూర్తాల సమయంలో వివాహాల సంఖ్య ఎక్కువగా ఉండే కారణంగా, ఫంక్షన్ హాల్స్ కోసం పోటీ పెరుగుతుంది.ఈ సేవల కోసం ప్రత్యేక వెబ్‌సైట్లు ఏర్పాటు చేయబడ్డాయి, అక్కడ భక్తులు ఆలయాలకు వెళ్లకుండా ఆన్‌లైన్‌లో సేవలను బుక్ చేసుకోవచ్చు. పూజల రుసుములు, వివాహాల కోసం హాల్స్ ఖాళీగా ఉన్న తేదీలు వంటి వివరాలు ఆన్‌లైన్‌లో